Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 27 ] AMARAVATI, WEDNESDAY, 24th NOVEMBER, 2021.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 24th November, 2021.

## L. A. Bill No. 27 of 2021

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH UNIVERSITIES ACT, 1991**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-Second year of the Republic of India as follows :-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Universities (Amendment) Act, 2021 Short title and commencement

(2) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint.

**2.** In the Andhra Pradesh Universities Act, 1991, in the Schedule, in the Table,- Amendment to Schedule.

(i) In column (3), against serial No.4, item No.2 shall be omitted.

(ii) after serial No. 16, the following entries shall be added in columns (I), (2), (3) and (4) respectively, namely:- Act No.4 of 1991.

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 17 | Andhra Kesari University. | Prakasam | Ongole and it may extend to any place within radius of ten miles around it. |

## STATEMENT OF OBJECT AND REASONS

The Government of Andhra Pradesh is committed to initiate a paradigm shift in the education system by improving access, equity, quality, affordability and accountability with special focus on Teacher Education along with multiple areas of study in order to enable and encourage high-quality multidisciplinary and cross-disciplinary teaching and research, and innovation across fields.

As envisioned in National Education Policy (NEP) 2020 to have one multidisciplinary university in each district, the government is desirous of establishing Andhra Kesari University as there is no university in Prakasam District. The said multidisciplinary university is proposed to be established in Pernamitta village of Santhanuthalapadu Mandal, Prakasam District, with an exclusive focus on Teacher Education, by relocating the existing P.G. Centre of Acharya Nagarjuna Universities Act, 1991.

The proposal is made in line with the recommendations laid in the NEP 2020, which focuses on the need for moving the teacher education that is currently in silos, into a multidisciplinary Higher Education Institutions, so that the students can have enriched learning experience eventually leading to enhancement in education standards and learning outcomes. Further, in the light of observations made by the Andhra Pradesh Education Reforms Committee pertaining to the lack of strength in quality teacher education, pre-service teacher training, lack of specialised courses in in-service trainings and dilution in quality of pre-service education, a need for establishment of an Institution with key focus in the area of Teacher Education to produce high quality teachers has been established.

As the pandemic has caused major and sudden changes in the classrooms, various gaps have been observed in terms of preparation of online content and its delivery to students in online classes. To address these lacunae, the proposed university intends to establish a Centre of Training (CoT) to provide competency-based professional development programs for the stakeholders involved in Higher Education and School Education through comprehensive blended training modules using the latest ICT infrastructure and relevant tools. The center will emerge as a learning environment and capacity building centre for all the teachers in the State.

The proposed Andhra Kesari University would cater to the educational needs of students residing in the local and neighboring areas more effectively

and produce high quality teachers by strengthening the quality of teacher education (pre-service and in-service teacher training). It also intends to build thoughtful professionals with the skills needed to join an ever-demanding workforce while providing exceptional research and analytical skills through rigorous academic programs.

In order to achieve the aforesaid objects, the Government have decided to make suitable amendments to the Andhra Pradesh Universities, Act, 1991

This Bill seeks to give effect to the above decisions.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**FINANCIAL MEMORANDUM**

The proposal pertains to bringing out an amendment Universities Act, 1991.

The Government shall provide the required funds to Andhra Pradesh Andhra Kesari University in due course.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PRECEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Universities (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2021, నవంబరు నెల, 24వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 27వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

అనుసూచికి సవరణ. 1991లోని 4వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991లోని అనుసూచిలోగల, పట్టికలో,-

(i) క్రమ సంఖ్య 4కి ఎదురుగా (3)వ గడిలోని ఐటమ్ నెం. 2ను వదలి వేయవలెను.

(ii) 16వ క్రమసంఖ్య తరువాత, (1), (2), (3) మరియు (4) గడులలో వరుసగా ఈ క్రింది నమోదులను చేర్చవలెను; అవేవనగా,-

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 17 | ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం | ప్రకాశం | ఒంగోలు మరియు దాని చుట్టూ పదిమైళ్ళ పరిధిలోపల ఏదేని ప్రదేశమునకు దీనిని విస్తరించవచ్చును. |

## ఉద్దేశాలు - కారణాలు

బహుళ విద్యా విషయక మరియు సంకీర్ణ విద్యా విషయక బోధన మరియు పరిశోధన మరియు ఆవిష్కరణ రంగాలలో అధిక నాణ్యతకు వీలుకల్పించుటకు మరియు ప్రోత్సహించుటకుగాను బహుళ అధ్యయన రంగాలతో పాటుగా బోధనా విద్యపై ప్రత్యేక శ్రద్ధతో అందుబాటు, ఈక్విటీ, నాణ్యత, స్తోమత మరియు జవాబుదారీతనమును మెరుగుపరచుట ద్వారా విద్యావ్యవస్థలో ఒక నమూనా మార్పును ప్రారంభించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కట్టుబడి ఉంది.

ప్రతి జిల్లాలో ఒక బహుళ విద్యా విషయక విశ్వవిద్యాలయము కలిగివుండాలని జాతీయ విద్యా విధానము (ఎన్ఇపి), 2020 ఆశించినందుననూ, ప్రకాశం జిల్లాలో విశ్వవిద్యాలయము లేకపోవుట వలన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయమును స్థాపించవలెనని ప్రభుత్వము వాంఛిస్తున్నది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రస్తుత పి.జి. కేంద్రమును పునఃస్థాపించుట ద్వారా ఉపాధ్యాయ విద్యపై ఒక ప్రత్యేక దృష్టిని సారించి ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలము, పేర్నమిట్ట గ్రామములో సదరు బహుళ విద్యా విషయక విశ్వవిద్యాలయమును ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుట జరిగినది.

ఈ ప్రతిపాదన, ఎన్ఇపి 2020లో నిర్ధారించిన సిఫారసులకు అనుగుణంగా రూపొందించబడినది. ఇది, ప్రస్తుతము అస్తవ్యస్తముగానున్న ఉపాధ్యాయ విద్యను ఒక బహుళ విద్యావిషయక ఉన్నత విద్యా సంస్థలలోనికి తరలించుట కొరకు గల అవసరంపై దృష్టిని సారిస్తుంది. తద్వారా విద్యార్థులు, విద్యా ప్రమాణాలు మరియు అభ్యసన ఫలితాలలో పెరుగుదలకు అనుషంగికముగా దారితీసే అభ్యసన జ్ఞానముతో నిండిన అనుభవమును కలిగివుంటుంది. ఇంకనూ, ఉపాధ్యాయ విద్య నాణ్యత సర్వీసుకు ముందు ఉపాధ్యాయ శిక్షణ, సర్వీసుకు ముందు ఉపాధ్యాయ శిక్షణలో పటిష్టత లేకపోవుట, సర్వీసులో ఉండగా శిక్షణలలో ప్రత్యేక కోర్సులు లేకపోవుట మరియు సర్వీసుకు ముందు విద్య నాణ్యతలో తగ్గుదలకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్కరణల కమిటీ చేసిన పరిశీలనల దృష్ట్యా, అధిక నాణ్యతగల ఉపాధ్యాయులను తయారుచేయుటకు ఉపాధ్యాయ విద్య అంశములో ప్రధాన శ్రద్ధతో ఒక సంస్థను ఏర్పాటుచేయు అవసరాన్ని ప్రతిపాదించినది.

ఆన్‌లైన్ అంశాలను తయారుచేయుట మరియు ఆన్‌లైన్ తరగతులలో విద్యార్థులకు దాని డెలివరీపరంగా వివిధ అంతరాలను గమనించడమైనది. తరగతి గదులలో ఒక భారీ మరియు ఆకస్మిక మార్పును, మహమ్మారి కలిగించినది. ఈ అంతరమును సరిదిద్దుటకు ప్రతిపాదిత విశ్వవిద్యాలయము అధునాతన ఐసిటి మౌలిక సదుపాయములు మరియు సంబంధిత సాధనాలను ఉపయోగించుకుంటూ సమగ్ర, సమ్మిళిత శిక్షణా విధానాల ద్వారా ఉన్నత విద్య మరియు పాఠశాల విద్యలో ప్రమేయం కలిగి ఉండిన స్టేక్ హోల్డర్లకు పోటీ ఆధారిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి ఒక శిక్షణా కేంద్రాన్ని (సిఓటి) స్థాపించాలని ఉద్దేశిస్తున్నది. ఈ కేంద్రం, రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఒక అధ్యయన పర్యావరణముల మరియు సామర్థ్య నిర్మాణ కేంద్రముగా ఆవిర్భవిస్తున్నది.

అధ్యాపక విద్య (సర్వీసులో చేరడానికి ముందు మరియు సర్వీసులో చేరిన అధ్యాపకులకు శిక్షణ) యొక్క నాణ్యతను పటిష్టపరచడం ద్వారా స్థానిక మరియు పరిసర ప్రాంతాలలో నివశిస్తున్న విద్యార్థుల యొక్క విద్యాపరమైన అవసరాలను ప్రతిపాదిత ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయము సమకూర్చి, మరింత ప్రభావవంతంగా మరియు అత్యంత నాణ్యమైన అధ్యాపకులను అందించును. కఠినమైన విద్యావిషయక కార్యక్రమాల ద్వారా అసాధారణ పరిశోధన మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలను కల్పించే క్రమంలో అన్ని వేళలా డిమాండ్ ఉండే ఉద్యోగంలో ప్రవేశించడానికి అవసరమైన నైపుణ్యాలతో ఆలోచనా పూర్వక వృత్తి నిపుణులను తయారు చేయాలని కూడ ఇది ఉద్దేశిస్తున్నది.

పైన చెప్పబడిన లక్ష్యాలను సాధించుటకు ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ చట్టము, 1991కు తగిన విధంగా సవరణలు చేయాలని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయాల అమలుకు ఉద్దేశిస్తున్నది.

డా. ఆదిమూలపు సురేష్,
విద్యాశాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991కి ఒక సవరణను తీసుకురావడానికి సంబంధించిన ప్రతిపాదన.

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులను ప్రభుత్వము క్రమేణా సమకూర్చును.

డా. ఆదిమూలపు సురేష్,

విద్యాశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్,
విద్యాశాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.